# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# యేసు పన్నెండుమంది శిష్యులను ఎన్నుకొనుట


వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Byron Unger; Lazarus
దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.



కథ 39 నుండ 60

www.M1914.org

*Bible for Children, PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


తెలుగు

Telugu

యేసు ఆశ్చర్యకరమైన గొప్పకార్యాలు చేశాడు. వ్యాధిగలవారిని స్వస్థపరిచాడు. బాధింపబడినవారికి హృదయములో శాంతిని అనుగ్రహించి దేవుని వాక్యాన్ని వారికి ప్రకటించాడు.



1

అనేకమంది ప్రజలు ఆయనయొద్దకు స్వస్థతకొరకు మరియు సహాయము కొరకు వచ్చారు.



2


వారిలోనుండి తనను వెంబడించుటకు, దేవుని పనిలో సహాయముగా ఉండుటకొరకు ఆయన పన్నెండుమందిని ఏర్పరచుకున్నాడు.
3


నీకున్న ముఖ్యమైన విషయాల గురించి నీవు ప్రార్థన చేస్తున్నావా? యేసు చేశాడు. ప్రశాంతమైన వాతావరణంలో కొండలమీద యేసు తండ్రికి ప్రార్థించాడు. సూర్యాస్తమయం వరకు ఆయన ప్రార్థనలో ఉన్నాడు.
4


ఆయన (యేసు) రాత్రి అంతయు ప్రార్థనలో గడిపాడు.
5


ఉదయమైనప్పుడు ఆయన తనను విధేయతతో సేవించినవారిని పిలిచి వారిలోనుండి పన్నెండుమందిని ఆయన అపొస్తలులుగా ఎన్నుకున్నాడు.
6


యేసు మొదట ఇద్దరు అన్నదమ్ములను ఎన్నుకున్నాడు. వారిలో మొదటివాడు సీమోను పేతురు, రెండవవాడు ఆంద్రెయ. యేసు వారిని పిలిచినప్పుడు వారు చేపలు పట్టు పనిని విడిచిపెట్టి యేసును వెంబడించారు.
7


జెబెదయి కుమారులైన యాకోబు, యోహానులు కూడా తమ వలలను విడిచిపెట్టి యేసును వెంబడించారు.
8

మరియు ఆయన (యేసు) ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, తోమా, జెలోతే అనబడిన సీమోను, అల్పయి కుమారుడగు యాకోబు, యాకోబు సహోదరుడగు యూదా, మరియు యేసును అప్పగించిన ద్రోహియైన ఇస్కరియోతు యూదాలను కూడా ఎన్నుకొన్నాడు.



9

యేసు తన బోధను బండమీద కట్టిన గట్టి ఇంటిని పోలియుంటుందని చెప్పాడు. వానలు వరదలు వచ్చినప్పుడు ఆ ఇల్లు కూలిపోదు.



10

తన బోధను అంగీకరింపని వారి పరిస్థితిని ఇసుకమీద కట్టిన బలహీనమైన ఇంటితో పోల్చిచెప్పాడు. వరదలు వచ్చినప్పుడు ఆఇల్లు కూలిపోతుంది.



11

యేసు బోధించిన కొన్ని ఆజ్ఞలు కష్టమైనవి. “నిన్నుకుడిచెంపమీద కొడితే వారికి నీఎడమ చెంపను కూడా చూపించు”, “మీశత్రువులను ప్రేమించండి” అని ఆయన బోధించాడు.



12

వేషధారులైన యూదా మతనాయకులవలె మనుష్యులకు కనబడునట్లు కాకుండా రహస్యముగా దేవునికి ప్రార్థన చేయాలని యేసు బోధించాడు.



13

తనను నమ్మువారికి దేవుడు ఆహారమును బట్టలను అనుగ్రహిస్తాడని యేసు చెప్పాడు.



14













యేసు పన్నెండుమంది శిష్యులను ఎన్నుకొనుట

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **4-7**, మార్కు **1**, లూకా **6**

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!